


# డోర్నకల్ బరిలో.. పోటీ చేసే అభ్యర్థులు వీరే

## ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎన్నికల కోసం జరిగిన నామినేషన్ ల ఘట్టం తుది దశకు చేరుకుంది. మంగళవారం ఉపసంహరణలు ముగియడంతో మున్సిపాలిటీలోని 15 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులను అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ ప్రకటించింది. రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లను దాఖలు చేసినప్పటికీ ఆయా పార్టీలు తమ తుది జాబితాను ఫైనల్ చేశాయి.

### కాంగ్రెస్ అభ్యర్థులు ..

కాంగ్రెస్ పార్టీ నుంచి 1వ వార్డుకు లావణ్య శ్రీనివాస్, 2వ వార్డు బానోత్ ప్రమీలా, 3వ వార్డు బదావత్ వీరన్న, 4వ వార్డ్ భూక్య మమత, 5వ వార్డు బాదావత్ హేమలత, 6వ వార్డు కొండేటి రాజ కుమారి, 7వ వార్డు తేజావత్ నవీన్, 8వ వార్డ్ నున్సావత్ బద్రు, 9వ వార్డు ఏపూరి రమణయ్య, 10వ వార్డు మల్లం ప్రవీణ, 11వ వార్డు బొబ్బల సంధ్య, 12వ వార్డు బడేటి రామ్ కోటేష్, 13వ వార్డు ఎల్లావుల సువర్ణ, 14వ వార్డు బోడ అమల, 15వ వార్డు గారె రమేష్ బరిలో నిలిచినట్లు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రనాయక్ ప్రకటించారు.

### బీఆర్ఎస్ అభ్యర్థులు..

బీఆర్ఎస్ పార్టీ నుంచి 1వ వార్డుకు కొండేటి హేమచంద్ర శేఖర్, 2వ వార్డు బానోతు నాగలక్ష్మి, 3వ వార్డు షేక్ రహీం పాషా, 4వ వార్డు ధరావత్ విజయ, 5వ వార్డు దివ్య, 6వ వార్డు భాషిపంగు లక్ష్మీప్రసన్న, 7వ వార్డు గుగులోత్ వీరన్న, 8వ వార్డు గుగులోత్ రాము, 9 వ వార్డు బోరగల శరత్, 10వ వార్డు మౌనిక జైన్, 11వ వార్డు పచ్చిపాల ధనమ్మ, 12వ వార్డు కొత్త వీరన్న,13వ వార్డు కొత్త రాంబాబు, 14వ వార్డు ఆంగోత్ శైలజ, 15 వార్డు సతీష్ కుమార్ (చంటి) బరిలో నిలిచారు.






# ప్రజల రుణం తీర్చుకోలేనిది

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- అభ్యర్థుల చేతికి బీ-ఫామ్స్ అందజేత

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థుల చేతికి బీ–ఫామ్స్ అందజేశారు. అధికారికంగా పార్టీ తరపున బీ–ఫారాలు అందుకున్న అభ్యర్థులు ప్రభుత్వ ప్రజారంజక పాలన, అమలవుతున్న గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లి ఓటర్ల ఆశీస్సులు పొందాలని కడియం కావ్య పిలుపునిచ్చారు. వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ప్రత్యర్థుల వ్యూహాలను సమర్థంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపు సాధిస్తారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎంపీ కోరారు. గత పాలకులు స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీ చేస్తానని గత ఎమ్మెల్యే మాటలు చెప్పడమే తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాతే స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళిలో పవన్ కళ్యాణ్ సతీమణి పూజలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మలు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేసినట్లు కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.




# క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

- ఎంపీడీవో గుమ్మడి కల్పన
- ఘనంగా సీఎం కప్ క్రీడల ప్రారంభం

**వరంగల్ వాయిస్, దామెర:** యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సీఎం కప్' పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని దామెర ఎంపీడీవో గుమ్మడి కల్పన పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు ఈ పోటీలు ఒక గొప్ప వేదిక అని, ఇక్కడ ప్రతిభ చాటితే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గరిగే కల్పనా కృష్ణమూర్తి, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎంఈఓ రాజేష్ కుమార్, ఎంపీఓ రంగాచారి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మైదానంలో క్రీడాకారుల కేరింతలు, పోటీల హోరాహోరీతో దామెర స్కూల్ గ్రౌండ్ కోలాహలంగా మారింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com